Regd No. N. 46 / M 3813

వెల :ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ వైశాఖ బ॥ ౬ (౨౭-౫-౧౯౪౦ ఫ.) సోమవారము సంచిక ౭

జర్మనులు పట్టుకొన్న ప్రదేశాల పునరాక్రమణ యత్నము

జర్మను సేనాదళములు ఉత్తరసముద్రతీరము చేరగల్గుట

హంగరీవైపు రష్యాసైనిక సంచలనము

మే ౨౦వ తేదినుండి ౨౪వ తేదివరకు వచ్చిన యుద్ధవార్తలవల్ల ఫ్రెంచిసేనలు, బ్రిటిషుసేనలు ను జనరల్ వేగాండుగారి నాయకత్వమున జర్మనుసేనలు పట్టుకొన్న ఫ్రాన్సులోని ప్రదేశముల ను తిరిగి పట్టుకొనుటకు ప్రారంభించెనన సంగతి ముఖ్యమైనది. ఈవిధముగా మే ౨౧వ తేది నాటికి జర్మను యీస్నెనదిమీదుగా దాటిపోయి అరాస్‌ను, ఏమియన్సును ఆక్రమించియుండిరి. కాని మరునాడే ఫ్రెంచిసేనలు తిరిగి అరాస్‌ను పునరాక్రమించినవి. ఇక రెండవ పునరాక్రమణ ము ఏమనగా, మే ౨౩వ తేదినాడు మిత్రమండలి సేనలు కాంబ్రేకున్ను వాలెన్సియన్సుకున్ను మధ్య ఘోరయుద్ధముచేసి కాంబ్రేవరకుగల ప్రదేశమును ఆక్రమించినవి.

కాని జర్మనుసేనలమాత్రము తమ పురోగమ నమునిడుటలేదు. అవి ఇంగ్లాండును ఎదురుగానుం డు ఫ్రెంచిసముద్రతీరమువైపు నడచుచు మే ౨౪వ తేదినాటికి అరాస్—బొలోనులమధ్య మి త్రమండలిసేనలను ఛేదించుకొని సముద్రతీరపు రే వులను చేరినవి.

"కాని ఫ్రాన్సుదేశములో అక్కడక్కడ జ ర్మనుసేనలను మిత్రమండలిసేనలు ముందుకు సాగ గుటచ్చుటలేదు. సెడానుకు దక్షిణమున జర్మను సేనలు జయముగాంచలేదు.

జర్మనులు మే ౨౦వ తేదిన [illegible]ను పట్టుకొనిరి. ఏమియన్సు[illegible]ము ౫౦౦౦ జర్మనుసేనముట్టు ముట్టడి వేయబడినది. ఇది ని శ్చితఫలితములు

ఇక ప్రతికోజును జర్మనులవశమందున్న రైల్వే ములగు రాకపోకల సౌకర్యములమీదను, పె ట్రోలు స్థావరములమీదను, ఇతర యుద్ధోపకరణము లమీదను, బ్రిటిషువిమానములు బాంబులను ప్రతి రోజును వేయుచునేయున్నవి. బ్రిటనుమీదికి జ ర్మనువిమానములుకూడ పోయి బాంబులు వేయు చున్నవి. ఇట్లే ఫ్రెంచి విమానాలను చేయుచు న్నవి. కాని ప్రతివారును తామే ఎక్కువ శత్రు విమానములను పడగొట్టితిమనియు, తమ విమాన ములే చాలతక్కువ నష్టమయ్యెననియు వివరించు చున్నారు.

పార్లమెంటు సభ్యుల అరెస్టులు

మొత్తముమీద బ్రిటిషువారును, ఫ్రెంచివా రును యుద్ధస్థితి చాల ఘోరముగ నున్నదని ఒ ప్పుకొనుచున్నారు మే ౨౨వ తేదినాడు బ్రిటి షుపార్లమెంటు కామన్సుసభవారు ఆమోదించిన శాసనమొకదానిచే ౧౯౩౯ సం॥పు అత్యవసరా ధికారముల చట్టముచే బ్రిటిషురాజుగారికి యివ్వ బడిన అధికారములు హెచ్చుచేయబడినవి. దీని వలన బ్రిటనులో ఏవ్యక్తిచేగాని ఏఆస్తిపనిగాని చే యించుకొనుటకును, ఏకరిఆస్తినిగాని ప్రభుత్వము నకు అవసరమనిపించు విధాన ఉపయోగించుకొ నుటకును, లేదా, నాశముచేయుటకును, ఏవ్యా పారసంస్థనుగాని రద్దుచేయుటకును సర్వాధి కారము లభించుచున్నవి. ఈచట్టము ఆదేశ [illegible] ప్రవేశపెట్టబడి ౨౪ గంటలలో పూర్తిగా [illegible]

ఇంకొక విశేషము బ్రిటిషు పార్లమెంటులో కామన్సుసభలో సభ్యులును, "బ్రిటిషు యూని యను ఆఫ్ ఫాసిస్టుస్" అను సంస్థకు చెందినవా రును అగు సర్ ఆస్వాల్డుమోస్లీ ఫ్రాన్సిస్ హాకి న్స్, డేకర్ ఫాక్సుసతి మున్నగు ముఖ్యులు మే ౨౨వ తేదీనాడు అరెస్టు చేయబడినారు, వీరు ఫాసిస్టు సంస్థలతో చేరిఇటలీలోని, దానివెంట జ ర్మనీకిని అనుకూలముగా పనిచేయవచ్చునని ప్రభుత్వమువారికి అనుమానముగా నున్నట్లు కను పించును

బెల్జియములో యుద్ధము

బెల్జియంలో యుద్ధము ఇంకను జరుగుచున్న ది. ఇక్కడ జర్మనులు ఫ్రెంచిసేన ఛేదించుకొని మిత్రమండలిసేనల [illegible] రాకపోకల సౌక ర్యములను తారుమారు చేయుచున్నారు. అటకిల్ జర్మనుల చేతులలో చిక్కెను

నార్వేలో యుద్ధము

ఈ నాలుగురోజులలో ఉత్తరనార్వేలో నా ర్వే సేనలు బిలబాలాకును కోల్పోయిరి. [illegible] కాని లాయాపర్వతముక్రిందికి జర్మనుసేనలను తరు ముగొట్టి విజయముగాంచినట్లు వార్తవచ్చినది

హంగరీపక్క రష్యా సేనలు

ఇది ఇట్లుండ జర్మనీహంగరీలకు సరిహద్దు వైపునకు రష్యాసేనలు పోవుచున్నట్లు ఒకవార్త వచ్చినది. ఈసేనలురుమేనియా, రష్యాలమధ్య స రిహద్దులోనుండి బయలుదేరినవట. ఈ సేనలు క దలిక అర్థమేమిటో!

రుమేనియా సన్నాహాలు

రుమేనియాలో యుద్ధకాలమునకు అవసరము అయిన సన్నాహములు చేయబడుచున్నవి. ఇం తవరకు సేనలోకి పిలువబడనివారలు అందరును ౨౪ గంటలలో సేనలో చేరుటకు ఆజ్ఞాపించబడి నారు.

ఇటలీ సన్నాహములు

ఇటలీలో క్రొత్తశాసనములు చేయబడినవి. వీ టిచే వ్యక్తుల సొంతఆస్తులనుకూడ ప్రభుత్వమువా రు తమకవసరమైనవిధమున వినియోగించుకొనవ చ్చును. దేశములోని ఏవస్తువునైనను ప్రభుత్వ ము తమకవసరమనితోచినవిధిని ఉపయోగించు కొనవచ్చును

అమెరికా సన్నాహములు

అమెరికాలోకూడ విమానముల సంఖ్యను వృద్ధిచేయుట, యుద్ధరంగములకు తగిన సైన్యములను తయారుచేయుట మున్నగుసన్నాహముల కలకల ము వినబడుచున్నది. ఇరాక్, పాలెస్తయిను ట్యూనిస్, ఈజిప్టు టాంజియరులనుండి అమెరి కను సముద్రమార్గము ఒంటించబడకముందే స్వదే శమునకు తిరిగిచేరవలెనని అమెరికా ప్రభుత్వాధి కారులు హెచ్చరిక చేయుచున్నారు. అమెరి కాకూడ యుద్ధములో దిగవచ్చునను వ్యాఖ్యాన ము ఒకటి బయలుదేరినది.

చైనా జపానులయుద్ధము

చైనాలో జపానుసేనయుద్ధము సాగుచునే యున్నది. నాల్గురోజులలోని పోరాటాల లో జపానువారు తాముగెలిచితిమని చెప్పుచు న్నారు. చైనావారు తామే గెలిచితిమనుచు న్నారు.

హిట్లరుకు జపాను లేఖ

ఇది ఇట్లుండ హాలెండు జర్మనులవశమైనదిగ దా! హాలెండుకు చెందిన ఈస్టిండీసుకూడ మీరా కావలెనంటురా లేక ఇప్పటున్నట్లే ఉంచెదరా, యని జపానుప్రభుత్వమువారు హిట్లరుగారికి లేఖ వ్రాయగా ఎట్టిప్రశ్నకును జవాబుచెప్పుటయే లేద ని జపానువారల ఘోషగానున్నది.

జపాను తోవర్తక సంప్రదింపులు

ప్రభుత్వ ప్రకటన

సిమ్లా, మే ౨౧

ఒకప్రభుత్వ ప్రకటన యిట్లు తెలుపుచున్నది "జర్మనీలో యుద్ధము ఏర్పడుటవలన రెండు సంగతులు ముఖ్యముగా చూచుకొనవలసియున్న ది, (౧) మిత్రమండలికి అవసరమైనసరుకు ఇం డియానుండి సప్లయిఅగునట్లు చూచుట, (౨) ఇండియాప్రత్తి జపానుద్వారా జర్మనీకి చేరకుం డునట్లుచూచుట ఇట్టిపరిస్థితిలో ఇండియా ప్రత్తి ఎగుమతిచేయునట్లు జపానుతో ఎక్కువకాల ము నిలుచునట్లు వర్తకపు ఒడంబడిక చేసికొ నుట శ్రేయస్కరమని ఇండియా ప్రభుత్వ ము తలచుచున్నది. కావున వర్తక సంప్రదింపులు మరల ప్రారంభమగుటకు కొద్దిగా ఆలస్యము జరుగవచ్చును"

హిందూ మహమ్మదీయుల అల్లరులు

శివ గంగ తాలూకా కోటా [illegible](జిల్లా ఆత్రాఫ్ బల్దా, పర్గుణాను ముబారక)నందు హిం దూ మహమ్మదీయుల అల్లరులు జరిగినవి. [illegible] వ. ౧౦ది. గాయపడిరి.

నిజాం రాష్ట్రం నుండి వెడలగొట్టబడుట

సుంకర వీరభద్రరావుగారిపై ఆజ్ఞ

ఖమ్మంమెట్టు నివాసియగు సుంకర వీరభద్ర రావు అనువారు ౨౪ గంటలలో గానిజాంరాష్ట్ర మునుండి వెడలిపోవలెననియు, మ-ఘు-వ- ని జాం ప్రభుత్వానుమతిలేకుండ మరల నిజాంరాష్ట్ర ములో ప్రవేశించరాదనియు ఆజ్ఞను సదరువీరభ ద్రరావుగారికి మే ౨౧వతేదినాడు అందజేసిన ట్లు హిందూపత్రికకు వారి బెజవాడవిలేఖరి మే ౨౪వ తేదినాడు పంపినవార్తలోనున్నది. వీరభద్ర రావుగారికి కొండపల్లివరకు రైల్వేటిక్కెట్టుకొని యిచ్చి, వారివెంట ఆస్టేషనువరకు పోలీసులు పో యిరట.

యుద్ధపు పుకారులు

బొంబాయి ప్రభుత్వచర్య

బొంబాయి, మే ౨౧

అసత్యమైనట్టియు భీకరమైనట్టియు యు ద్ధపు పుకారులను ప్రచారముచేయుటలో, [illegible] [illegible] చట్టం ప్రకారము శిక్షింపబడుదురని బొంబా యిప్రభుత్వం ప్రకటించెను. ఇటీవల బొంబాయి నగరములో ఇట్టిపుకారులు [illegible]

ప్రజలు-ప్రభుత్వం

ప్రభుత్వమన నేమి? నేటి ప్రభుత్వవిధానమెద్ది? ప్రభుత్వములో ప్రజలస్థానము ప్రజల కర్తవ్యం

ముఖ్యలగు విషయములు, వాని పరిష్కార విధానములు విపులముగా చర్చింపబడినవి.

యుద్ధస్థితి-భారతదేశ దాయపుగతి

రక్షణ సలహా సంఘపు పునరుద్ధరణ

ఆంధ్రపత్రికకు ప్రత్యేకవిలేఖరి, ఢిల్లీనుండి ఇట్లు తెలిపినాడు.—

ఐరోపాఖండమునందు పరిస్థితులు త్వరితగతిని మారిపోవుచున్నవి. క్రొత్తపరిస్థితులు ఏర్పడునప్పటికి సిమ్లాలో వివిధశాఖలలో అవసరములు తీర్చుకొనుటకు క్రొత్తక్రొత్త మార్పులు గావింపవలసియున్నది.

జర్మనీ హాలండ్ బెల్జియంలపై దండెత్తిన సమయముననే జపాను భారతదేశ వర్తక రాయబారముల ఆపివేయ నిశ్చయింపబడెను. ఐరోపాలో యుద్ధము తీవ్రరూపము దాల్చినది ప్రజాస్వామ్యరక్షణకు, చిన్నదేశముల స్వాతంత్ర్య రక్షణకు సర్వయత్నములు గావింపవలసినసమయము వచ్చినది. జర్మనీ క్రొత్తగ గావించుచున్న అత్యాచారములను కాంగ్రెసు నాయకులు ఖండించి ముందంజవేయుట ప్రశంసింపబడుచున్నది రాజేంద్రప్రసాద్ గారు "ఇంగ్లండు ఫ్రాన్సులు విజయమునందవలెనని నేను వాంఛించుచున్నాను" అని పలికిరి. పీరిఅభిప్రాయము కాంగ్రెసులో సామాన్యాభిప్రాయముగ ఎంచవచ్చును జర్మను దౌష్ట్యమునకు అవులిగాబడిన దేశములు మిత్రమండలిదేశములకు ఇచ్చటిప్రజలు సానుభూతి వెల్లడించిరి. ఆ దేశములనుండి రోజు సిమ్లాకు వచ్చి పడుచున్నవి. పీటిప్రాధాన్యమును అధికారులు గుర్తించిరి.

మంత్రివర్గమునందలి మార్పులు

బ్రిటనులో గావింపబడిన మంత్రివర్గముల మార్పులు ఈదేశమున కెంతయో ప్రాముఖ్యమైయున్నవి. జర్మనుల తీవ్ర దండయాత్రవలన గలిగిన యుద్ధపరిస్థితిలో భారతసమస్యను చర్చిలు తనకు నచ్చినరీతిగా చేయునేమోయని భయమొకటుండియుండెను. జట్లండుప్రభువు వ్యక్తిచెప్పి పార్లమెంటునందు హెచ్చు అనుభవముగల ఆమెరీగారిని భారత కార్యదర్శిగ నియమించినందున కార్యక్రమము విచ్ఛిన్నము చేయలేదని తేటతెల్లమగుచున్నది. భారతదేశమునెడ చర్చిల్ గారి కిది వరకు భావములు ఎంతమాత్రము ఉత్సాహకరముగ లేవుగాని ఆయన ఉదార స్వభావము, ఆలోచనలు ధైర్యముతో గావింప సమర్థుడు. అటులనే ఆమెరీగారుకూడా ఉత్సాహవంతుడు, సమవర్తనుడు. స్వయముగ వ్యవహరించు బుద్ధిగల అధీరుడు, అట్టిరొడు ప్రపంచపరిస్థితుల మార్పును, కాలమానస్థితులనుబట్టి చర్చిల్ గారు తమ భావముల మార్పుకొని భారతదేశమునందు శాంతి, ఐకమత్యముల నెలకొల్పగలడని ఆశింపదగును, హెచ్చుగ పార్లమెంటరీ కార్యక్రమమునందును మంత్రివర్గమునందును అనుభవముగల శర్ శామ్యూల్ హోరును భారతదేశమునకు రాజప్రతినిధిగ బంప నతడుంకించుచున్నాడు ఈయన తర్వాతనే లోథియను ప్రభువుపేరు చెప్పబడుచున్నది. సర్ శామ్యూల్ హోర్ గారిని భారతదేశమునకు పంపుటకే ఆతనికి మంత్రివర్గమునందు స్థానమొసంగబడలేదని తలంచుచున్నారు.

రాజప్రతినిధి ఏమిచేయును

ప్రస్తుత రాజప్రతినిధి యొసంగు సలహాపైననే భారతదేశమునెడ నూతన మంత్రివర్గమువారి వర్తింపుచుండుటకు ఆధారపడియుండును. రాజప్రతినిధి ఇదులలో పున ప్రతిష్టంభనము నంతమొందించి ఈ దేశీయ మనోరథముతో తనదేశమునకు పోవుటకు యత్నింపగలరు. అందులకు ప్రస్తుత పరిస్థితిని సువిచారితముగ పర్యాలోకన మొనర్చుచున్నారు. ప్రతిష్టంభమును తొలగించుటకు మహాత్ముని ఇతర రాజకీయ నాయకులను సంప్రదింపవచ్చును ఈసంవత్సరమున అనేక విధములవార్తలు వినుచున్నాము. త్వరలోనే మహాత్ముని రాజప్రతినిధి ఆహ్వానింపవచ్చునని కొందరనుచున్నారు. ఇందుకుముందు ప్రతిష్టంభము నంతమొందించుటకు ప్రజలకు ఆయన ఒకవిజ్ఞప్తి గావింపవచ్చునని కొందరనుచున్నారు, యుద్ధపరిస్థితులు తీవ్రముగ పరిణమించుటవలన అన్నిపక్షములను సమాధానపరచి, విదేశదాడి నెదుర్కొనుటకు దేశరక్షణగావించు యత్నములు సలుపబడియున్నది భారతదేశమునెడ బ్రిటన్ను కెనకగల రాజకీయభావముల వ్యక్తీకరించుటలో ఆసమస్య పరిష్కరింపబడగలదు

రక్షణ సలహా సంఘం

రక్షణ సలహాసంఘము నేర్పరచుయత్నములు రాజప్రతినిధి పీడివడుట గావింపను. మరికొన్నాళ్ళలో అది పునరుద్ధరింపబడవచ్చును, సెప్టెంబరుదాకా భారతశాసనసభ సమావేశము గాదు. కావున కార్యవర్గముద్వారా దేశరక్షణయత్నముల గావించుసందర్భమున ప్రజాప్రతినిధుల సంప్రతించుటకు వీలుపడదు, ఈకారములో గావించు ప్రతినిధుల తీరులో భారతీయయువకులకు వైనిక, వైమానిక, నావికశిక్షణల ఆధునిక పద్ధతుల ననుసరించి యొసంగవలెనను సూచనలు హెచ్చుగ గలవు భారతదేశముపై దండయాత్ర వచ్చునని భయపడనవసరములేదు దండయాత్రవచ్చుట కంగ సావకాశములేదు యుద్ధమెటుల పరిణమించునో తెలియరానిది గావున దేశరక్షణకు యుక్తమగుయత్నములు గావింపదగును, రక్షణచర్యలు త్వరితముగ సాగుటకు సంస్థానాధీశులను, భారత రాజకీయ నాయకులను హెచ్చరించుచు రాజప్రతినిధి మరియొకప్రకటన చేయవచ్చును ఇది యును రాజ్యాంగ సమస్యా పరిష్కారముపై ఆధారపడినదే గావున సమస్యపై పనిజరుగుటకు కొంతవ్యవధి పట్టవచ్చును

భారతీయులకు విమాన శిక్షణము

సర్ సులేమాన్‌గారి సూచన

కలకత్తా, మే ౨౧—

భారతదేశమునందలి విశ్వ విద్యాలయములు "ఫ్లైయింగుక్లబ్బుల" నేర్పరుపవలెనని ఆలీఘుర్ విశ్వవిద్యాలయోపాధ్యక్షుడగు సర్ మహమ్మద్ సులేమాను గారు స్టేట్సుమెనుపత్రికకు వ్రాయుచున్నారు, విమానములను నడుపుటకు ధైర్యసాహసములుకల యువకులు కావలసియున్నదనియు, అట్టియువకులు విశ్వవిద్యాలయములలో లభ్యులు గాగలరనియు ఆయనచెప్పుచున్నాడు విశ్వవిద్యాలయములవారు విమానము నడుపు శాస్త్రమును ఐచ్ఛికవిషయముగా నేర్పవలెను ఫ్లైయింగుక్లబ్బులలో విశ్వవిద్యాలయోపాధ్యాయులు మాత్రమే గాక యితరులనుకూడ కట్టుకొనవలెను ప్రభుత్వ సహాయమున్నచో ఈస్కీము జయప్రదమగుననని ఆయన చెప్పుచున్నాడు ఆలీఘురులో దీనికి మంచిఅవకాశములు గలవు దీనికి ఒకలక్ష రూపాయలుకావలెను తాను వేయి రూపాయలిచ్చుటకు సిద్ధముగానుండెనని ఆయన చెప్పుచున్నాడు —

పోలీసువారి కమిటీసభ

హైదరాబాదు మే ౨౨

పోలీసువారి కమిటీసభ జరుపబడెను దానిలో నవాబ్ అక్బరు హైదరీగారు సర్ అఖీల్ జంగుగారు, సర్ థియడోర్ టాస్కరుగారు, యస్ టీ హాలెన్సుగారు, నII అలియావర్ జంగుగారు, ఆజాహర్ హుసేనుగారు, రిహామతుల్లా జంగ్ బII గారు పాల్గొనియుండిరి

టెలిఫోనుకంపెనీలఖరీదు

మదరాసు, బొంబాయి, కలకత్తా టెలిఫోను కంపెనీలను ఇండియా ప్రభుత్వమువారు ౧౯౪౩ సంII న ముందైననో కొనుటకు రూపాయిలిచ్చి కొనుటకు తీర్మానించినారు

సిమ్లా మే ౨౦

యుద్ధము తీవ్రముగ సాగనంతవరకు రాజ్యాంగ ప్రతిష్టంభనము తొలగించుటకు జరుపబడు పూనుకొనడని రాజకీయవిషయములలో బాగుగా తెలిసినవారనుచున్నారు, ఐరోపాదేశమునందలి పరిస్థితులవలనతీరిక లేకపోవుటచేత పునర్నిర్మింపబడిన ఆంగ్ల మంత్రివర్గము భారతదేశము విషయమై విచారించుట గాని, రాజప్రతినిధికి ఉత్తరువు లొసంగుటగాని వీలుండదేవనియు తెలియుచున్నది నాజీల ఉపద్రవము తగ్గువరకు నిట్లు జరుగుట అనుభవము జిన్నాగారి వైఖరికూడ విపరీతముగానున్నదని యిచ్చట ననుచున్నారు కొన్నాళ్లనుండి ఆయన నోరు మెదలించుటలేదు చిన్నసభను సమావేశపరుపవలెనను సూచన విషయమై అభిప్రాయమును చెప్పలేదు ఇంకను ఆయన దేశమును రెండుగా విభజింపవలెననియే యనుచున్నాడు కావున రాజప్రతినిధి నాయకుల సభి సమావేశపరిచినను జయప్రదముకాదని తలంపబడుచున్నది— కొన్నిసిద్ధాంతములను గాంధి జిన్నా గారలు అంగీకరించిన గాని నాయకులసభ జయప్రదముకాదని తలంపబడుచున్నది యుద్ధముయొక్క ఉధృతముతగ్గి నాజీలు ఓడకొట్టబడినగాని భారత రాజకీయనాయకుల సభ సమావేశపరుపబడదు ఇట్టిసభ యెప్పుడు ఎట్లు సమావేశపరుపబడునను విషయ మింకను తెలియలేదు—

అగ్ని ప్రమాదము

౨౫౦౦౦ నష్టము
(స్వ వి)

ఖమ్మంమెట్టు, మే ౧౬

౧౨—౫—౪౦ తేదీన రెండు కరణాలు మ కోణములలో శ్రీ సు మారుమూడుగంటలసరిప్పుడు టుకొని పరశురామ్యపేట అయెను అరా ౧౨ దు కోణము వర్తకులు హారతిచ్చి దీపము మలిగిమల గనట్టుగాయుంచి తాళముచేసి వెళ్ళిపోయిరట ఇది ప్రతివర్తకుని అలవాటుయట తెల్లవారఝాము న అతిథివారలువచ్చి అర్తకుల గృహములో తెలుపగా వారలువచ్చి చూచుకొనేవరకు అన్నీ కాలిపోయెను ఇంకా ఇతరకార్యములు తెలియవచ్చుటలేదు

స్త్రీపునర్వివాహము

౧౪—౫—౪౦ తేదిన ఈపురములో మోతే నారాయణరావు జమీందారుగారి (ఏలూరు) యాజమాన్యమున, సుమారు ౧౬ సంవత్సరములు కొమ్మేపల్లి నివాసులగు వైశ్యులు శ్రీ సుగ్గల వెంకయ్యగారి కూతురు, ఏలూరు నివాసస్థుడు వైశ్యవరునితో జయప్రదముగా ఈప్రవర్తకుల ఆహ్వాన అభిమానములమీద జరిగెను. మేళతాళముల తో ఈపురములో భోజనములకు కూడా పిల్చిరి సామాన్యముగా అందరు వర్తకబృందమును పిల్చిరి, పంచరత్నములు చదువబడెను తదుపరి పు

మోటారు ఢీకొనుటవలన బాలిక మరణము

లాతూరు మే ౧౬

గతవారము ఒక మోటారుడ్రైవరు మోటారును వేగముగా నడపించుటవలన బాలికను ఢీకొనగా వెంటనే బాలిక మరణించెను డ్రైవరు ను రిమాండుఖైదులో ఉంచినారు.

సైకిలు ఒంటెను ఢీకొనుట

లాతూరులో ఒంటెలశాలకు సమీపమున ఒక్క దారిని ఒంటెను ప్రంచియుంచిరి సాయంత్రము సైకిలును తోలుచు ఒంటెను ఢీకొని బ్రోకవు దురముగాపోయి పడెను అప్పుడే అతనికి ఒకచేయి విరిగెను,

---

పద్మవాహా సంయాధ్యక్షులవారకు కొల్హాక నెం కటకిషన్ రావుగారు వెడితెరుంచి మతెను అభిప్రాయ అభినందనములతో సంతోషముగా జరిగెను లంచము నేరముచే త బాదులా

ఈ పురములో ఈమధ్య సబురిజిస్ట్రారువలో లంచము అడిగిన నేరముగూర్చి విచారణజరిగినది తనిఖీ సాహేబ్ దారుగారు సబురిజిస్ట్రారుగారిని రాయచూరునకు బదిలీచేసినారు, మోహనరావుగారిని పద్మినిజిల్లాకును తబాదులాచేసినారు సకలమనిసులను భాగ్యనగరమునకు విచారణసాక్ష్యములలో పిలిపించి విచారణ జర్పెదరట,

నల్లగొండ సనాతనుల విజ్ఞప్తి

హైద్రాబాదు మే ౨౨

హరిజనబాలురను హిందూస్కూలులో ప్రవేశ పెట్టరాదు అట్లు ప్రవేశపెట్టబడినచో ఆపాతకాలను నిషేధింతుమని నల్లగొండ సనాతనులు విద్యాశాఖ వారికి విజ్ఞప్తులు పంపుకొనిరి

పిడుగుచే నష్టములు

బీదు మే ౧౬

మంజిలేగామా తాలూకాలో నంద గామ్ లో పశువుల కొట్టముపై పిడుగుపడి రెండుఆవు లు మరణించెను ప్రక్కనున్న గోడకాలి కూలెను

పాలెం తాలూకానకూటుబాగిలో పెను గాలికి యిండ్ల కప్పులు యెగిరిపోయినవి ఒక మనుష్యుడు మరణించెను ఒకడు గాయపడెను

భగవాన్ లాల్ నారాయణ్ జీ
అత్తరు వ్యాపారులు.
ఉస్మాన్ బజారు హైద్రాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశ అత్తరు తైలములు అగరుబత్తీలు, కుంకుమపువ్వు, చాయ డబ్బీలు, జర్దా మొదలగునవి అమ్మబడును.

అభివృద్ధి మార్గమున మరియొక క్రొత్తవిషయము

గోద్రెజ్ కంపెని తమకుగల గొప్పసామర్థ్యము, జాతీయాభిమానములవలన నిరంతరము ముందుకుసాగుచు నూతనవికాసముల నందుచున్నది నిరంతరపరిశోధన, కృషి వలన గోద్రెజ్ నేడు మరియొక క్రొత్తసబ్బును సగర్వముగ నొసంగుచున్నది

Godrej — గోద్రెజ్
Vatni — వత్నీ
(మాతృభూమియొక్క)
వనస్పతి టాయిలెట్ సబ్బులు

దాంపత్యమునకు తగినటుల చేయుచున్నది గొప్పవిజ్ఞానశాస్త్రజ్ఞులు, చర్మవ్యాధినిపుణులపరీక్షలకు నిలువగలిగి విశ్వాసపాత్రమైన గోద్రెజ్ పరిశుద్ధతననుసరించి తయారుచేయబడి, అసమానమైన జాతీయసబ్బు ఆయియున్నది.

దేహసౌందర్యము, పరిశుద్ధత హిందూదేశసంప్రదాయము చల్లని వృక్షద్రవ్యమిశ్రమము "వత్ని"లో చేరియున్నందున చర్మమునకు నూతనసౌందర్యము నొసంగును దీని మృదువైన నురుగునందలి సువాసన చిట్టచివరకు మీ కానందము కలుగజేయును నేడేదీనిని ప్రథమ ప్రయోగము కొని తెచ్చిన యీ సబ్బు ఎలాంటి కష్టతరములను చేయక నిత్యకృత్యము గా మారగలదు.

ఒక ఎఱ్ఱ 3 అణాలు

చిన్నవిగా ఎల్లెడలకూడ దొరకును

Godrej — స్వదేశి — PRODUCT

గోద్రెజ్ సోప్స్ లిమిటెడ్
డిలైల్ రోడ్డు — బొంబాయి

స్వదేశీ ... సుమారు ... తయారుచేయునప్పుడు ... లకొన్న వేర తీసినతొ నూటికి 100 వంతులు ప్రాచీయము ... బడును.

దీర్ఘాయుష్మాన్ భవ

11 గంటలకు

హాయిగా కూర్చొని తేనీరు త్రాగు వేళయినది. ప్రొద్దున చేసినపనికి అలసిపోయిన తేనీరు త్రాగిన అలసట తగ్గును. ఈ చక్కని తేనీరు త్రాగుచు రోజంత ఏమి చేయవలెనో ఆలోచించుకొనుము.

టీ చేయు క్రమము

శుద్ధమైన వేడినీరు కొంచము వేడి చేసిన శుద్ధమైనపాత్ర ఒక స్పూన్ టీ యొక్కొక్కరికిన్ని, మొత్తముగా నొక స్పూన్ యధికముగాను పాత్రలోవేసి, బాగుగా మరుగుచున్న నీటిని పోయవలెను. 5 నిమిషములు తాళి గిన్నెలలోపోసి పాలు చక్కెర చేర్చవలెను.

ఇంకా ఎన్నుడు తేనీరు త్రాగవచ్చునో తెలుసునా

1. తెల్లవారుజామున,
2. మధ్యాహ్నము
3. సాయంకాలము.
4. రాత్రికి.

ఎప్పుడైన ఎక్కడైన టీ త్రాగవచ్చును

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్పాన్షన్ బోర్డువారిచే ప్రకటింపబడినది 1K 119

ఇండియా తేయాకుల్లో శ్రేష్ఠములు

LIPTONS WHITE LABEL TEA

LIPTON'S

లిప్టన్ వారి వైట్ లేబిల్, టీగరల్, జాకూజాకీ

నూతన రకములబట్టలు కావలెనా? రండి!
ధర భేదమున్నచో వాపసు తీసుకొనబడును
కైలాస వెంకన్నగారి శంకరయ్య
కింగ్స్ వే, సికింద్రాబాదు.

తామెప్పుడైన హైద్రాబాదునకువేంచేసినచో నాంపల్లి రాయల్ హోటల్ ను మరువకుడు.
[ఫోన్ నెం. ౩౪౬౭] అక్కడ ఉత్తమమైన ఏర్పాట్లు గలవు.

Khan and sons.

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర వైశాఖ బ॥ ౨

గురువారము

భిక్షావృత్తినిషేధయత్నము.

శ్రోత్రీగా నియుక్తులై పనిచేయుచున్నట్టి న్యాయశాఖ మంత్రిగారు ఈ రాష్ట్రమందు భిక్షావృత్తిని నిషేధించుటకై ఒక శాసనము చేయ దలపెట్టియుండుట సంతోషకరమైన విషయము. ఈ రాష్ట్రమందు, విశేషముగా నగరమునందు, బిచ్చపువృత్తిగా జీవించుచున్న వారల సంఖ్య అంతకంతకు మితిమీరి పోవుచున్నది. వారల వలన బాటసారులకు ఎంతెంతో చిరాకు కలిగించబడుచున్నది. ఈ బిచ్చగాండ్ర విషయమై ఇదివరలో చాల కాలముక్రింద రెండు మూడు పర్యాయములు మేము చర్చించి, వారలను నిరోధించుటకై తగిన చర్య అవసరమని సూచించియుంటిమి.

ఈ బిచ్చగాండ్రలో అనేక రకములవారలున్నారు. వారలలో చాలమంది శరీరపాటవమున్న వారలు. వీరలకు తగిన సంతోషదాయకమైనట్టి పనులను సంఘము ఏర్పాటుచేసి, ఆ పనులయందు వీరలను చేర్చుచో, ఈ బిచ్చగాండ్రకేగాక, సంఘమునకును ఎంతో ఉపయోగకరముగనుండ గలదు. ఇందుకు తగిన మంచి పథకము నేర్పాటుచేయుటయందే ప్రభుత్వముయొక్క పైపుణ్యమున్నది. కేవలము ప్రభుత్వ ధనమునుండియే ఇట్టి పథకమునకు ఖర్చు సాధ్యము కాకపోవచ్చును. కాని తగిన పథకమువేసి ప్రజలనుండి విరాళముగా కూడ సహాయమును రాబట్టికొనవచ్చును.

ఈ బిచ్చగాండ్రలో కొందరు కష్టము, కుష్టు మున్నగు అంటువ్యాధులవారలుకూడ ఉన్నారు. ఇట్టివారలను అందరితోపాటు బిచ్చల విడిగా సంఘములో తిరుగనిచ్చుట వలన వారల రోగములు సంఘములో ఇతరులకుకూడ వ్యాపించగలవు. ఇది ఉపద్రవకరము. దీనినుండి సంఘమును కాపాడుట ప్రభుత్వముయొక్క ముఖ్యతమ ధర్మము. ఇందులకు సాంక్రామిక వ్యాధులు గల వారలను జనవాసములకు దూరముగ విడదీసియుంచి అక్కడ చికిత్సచేయు ఏర్పాట్లు చేయుటకు తగిన ప్రణాళిక ననుసరించి శాసనముకూడ చేయుట అవసరము. రోగులను ఆవిధముగ దూరముగ విడదీసి రోగము నయమగునంతవరకు చికిత్సచేసి, పూర్తిగా నయముగాకున్నను, ఇతరులకు వ్యాపించజాలని స్థితివరకైనను ఆరోగ్యము చేకూర్చిన వారిని వదలవచ్చును ఆధునిక విధానముల క్రింద, ఇట్టి రోగిష్టులుకూడ జనవాసములకు దూరముగ నుండి చికిత్సలు పొందుచున్నపుడు వారలు కేవలము ఖర్చు చేయించువారు మాత్రమే గాక సంపాదించుకొనువారుగ కూడ నుండు నట్లు చేయుటకు ఉపాయములు లభింపవచ్చును.

బిచ్చమెత్తు వారలలో మరికొందరు శాసన నిర్బంధమును తమ మత ధర్మమునకు ఆటంకముగ నెంచు వారలుండవచ్చును. హిందూ మతమునందు చతురాశ్రమములలో బ్రహ్మచారులును, సన్యాసులును భిక్షాన్నాధారులే. ఈ మతధర్మములు విషయమున జోక్యము కలిగించుకొనని శాసనము చేయువిషయమై ప్రజాభిప్రాయము కనుగొని తగిన విధమున శాసనములో ఏర్పాట్లుచేయవచ్చును.

మొత్తముమీద బిచ్చల విడిగ భిక్షావృత్తిగలవారల సంచారములేకుండ నిరోధించుట సంఘక్షేమమునకు అవసరముగనుక, ఈ విషయమై సంఘములోని పెద్దలందరును శ్రద్ధతో వెంటనే ఆలోచించి తగిన వ్యవస్థచేయుట ముఖ్యమని మాత్రము చెప్పవలసి యున్నది.

అంజుమన్ తరక్కీ ఆదాబ్ వారి ఉర్దూప్రచారము

హైదరాబాదు(దక్కన్), తిరుగా అంజుమన్ తరక్కీ ఆదాబ్ వారి పక్షమున సయ్యద్ షబ్బీర్ అహమ్మద్ హాదామిగారి నాయకత్వమున ఒక రాయబారులవర్గము ఉర్దూప్రచారము సంచారము చేయుటకును పైసంస్థయొక్క శాఖలను అన్నిచోట్లను స్థాపించుటకును సంచారము చేయబోయియుండిరిగదా' వారు గుల్బర్గా, బీదరు, ఉద్గీరు, మొదలగునవి దాటి ఇప్పుడు ఉస్మానాబాదులో చేరియున్నారు ఉస్మానాబాదులో సివిలుసర్జను డాక్టరు రామచంద్రరావు గారి అధ్యక్షతన ఉర్దూ భాషాభివృద్ధిని గూర్చియు, అంజుమన్ తరక్కీ ఆదాబ్ వారి ఉద్దేశ్యములను గూర్చియు ఉర్దూ ప్రాముఖ్యమును గూర్చియు జనసామాన్యములో విద్య వ్యాపింపజేయుటకు వయోజనపాఠశాలల స్థాపనగూర్చియు చర్చించుటకై ఒకసమావేశము జరిగెను

ఉస్మానాబాదు అవ్వల్ తాలూక్దారు అగు అమీరలీ గారి పోషణక్రింద అంజుమన్ తరక్కీ శాఖయొకటి స్థాపించబడెను ఇంతవరకు ఈ రాయబారులు సైకిళ్ళపై ౪౦౦ మైళ్ళసంచారము పూర్తి చేసినారు ఇంకను ౨౦౦ మైళ్ళలోగా సంచారము నంతయు పూర్తి చేసెదరు

నిజాం రాష్ట్ర పద్మశాలి మహాసభ

(ప్రత్యేకవిలేఖరి) జగ్త్యాల

తే॥ ౧౪-౧౫ తేదీ ౧౯౪౦ ఆది, సోమవారములలో నిజాంరాష్ట్ర పద్మశాలి మహాసభ శ్రీమతి అవ్వ లక్ష్మీబాయమ్మగారి మామిడితోటలో స్వయంగా నిర్మింపబడిన అతిశ్రద్ధమైన సభాశాలలో దిగ్విజయముగ నిర్విఘ్నముగా జరిగినది సభాసమావేశమున దాదాపు పదిహేనువందల జనముండిరి, ఈసభకు నిజాం రాష్ట్రములోని వివిధ ప్రాంతములవారు వచ్చినదే గాక బ్రిటిషు ప్రాంతములలో నుండేకాక బొంబాయి, అహమద్‌నగరం, షోలాపురం, కర్నూలు, నంద్యాల, యిత్యాదిజిల్లాలనుండి [illegible] సభకు విచ్చేసిరి

ప్రథమమున అధ్యక్షులవారు ఆదివారం సాయంకాలము ౪గంటలకు బ్యాండు బాజామేళములతో ఊరేగింపుతో సభా మంటపమునకు రాంచిరి వరంగల్ వేద విద్యార్థి సంఘమువారు దైవప్రార్థన గావించిరి ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీయుత ఖ్యాతం వెంకటశెట్టి (హైకోర్టువకీలు జగిత్యాల)గారు కొన్ని కారణములచే సభకు రాజాలకున్నందున వారి ఉపన్యాసము ప్రధాన కార్యదర్శియైన శైవ్యభూషణ హకీం దాసరు జనార్దనముగారు చదివివినిపించిరి మరియు వనమాల దేవరాజంగారు జగ్త్యాల అహ్వానసంఘ పక్షమున జగ్త్యాల పరిసరప్రాంతములగల ప్రాచీన వస్త్రనిర్మాణ శిల్పమును గూర్చి అతిమనోహరముగా ఉపన్యసించిరి, అనంతరము అధ్యక్షులవారు తమ అధ్యక్షపీఠమలంకరించిరి సభకువచ్చిన సందేశములను అహ్వానసంఘమువారి నివేదిక శ్రీయుత గుంటక నరసయ్య పంతులుగారు చదివివినిపించిరి తదుపరి అధ్యక్షులవారి ఉపన్యాసము, వారి ఆజ్ఞానుసారము శ్రీమాన్ కొండా రామదాసురావుగారు మిగుల స్పష్టముగా చదివివినిపించిరి సభలో శ్రీమాన్ పండిత హకీం బాల్‌గోవిందదాసు, ఆయుర్వేదోద్ధారక గారు, శ్రీ వనంకృష్ణమూర్తి వకీలు, శ్రీ పగిడిమర్రి మల్లయ్య వకీలు యొక్క పితామహ వడ్డేపల్లి విఠోభా, శ్రీ డాక్టరు శ్రీ నీలారియల్లవరపు నరసయ్య శ్రీ పెద్దానగరయ్య శ్రీకుంటకి నరసయ్య పంతులుగారి ఉపన్యాసములు జరిగిన తర్వాత రాత్రి ౯గంటలకు సమావేశము ముగిసెను

రాత్రి పగి ౧౦ గంటలనుండి రెండుగంటలవరకు అధ్యక్షులవారి విడిదిగృహములో విషయనిర్ధారణ సభా సమావేశము జరిగినది [illegible] యము ౯గంటలనుండి ౨గంటలవరకు రెండవ సమావేశము జరిగెను కొన్ని తీర్మానములు మాత్రమే తీర్మానింపబడినవి తిరుగ సాయంకాలము ౪గంటలకు సమావేశమై కొదువ తీర్మానములు పూర్తిగావింపబడి, వైద్యభూషణ హకీం జనార్దనము గుంటక నరసయ్యపంతులు. మరియు వనమాల దేవరాజుగార్ల కృతజ్ఞత వందనములతో సభ ముగింపబడినది, జగ్త్యాల పరిసర గ్రామముల నుండి జట్టిచాకిరిబాధ ననుభవించుచున్నవారినుండి సభకు దాదాపు ౨౦౦ ప్రశ్నలువచ్చినవి. అందు బండలింగాపురము, చిన్నపల్లి సంస్థానముల లోనుండేవారి బాధలు మిగుల శోచనీయముగ నున్నట్లు చెప్పబడినది.

మలకపేట మున్నూరు కాపుసంఘము

హైదరాబాదు(దక్కన్) తిరుగా నేను పాతమలకపేటలో వొకినరసయ్యగారి అధ్యక్షతలో మున్నూరుకాపుసంఘ సమావేశమై సంఘము ఏర్పాటుచేయబడినది

చాకి నర్సయ్యగారధ్యక్షులు, చాకిరంగయ్యగారుసాధ్యక్షులు మనికొండ వీరయ్యగారు కార్యదర్శి శెట్టిగారి వెంకటేశంగారు సహాయకార్యదర్శి నల్లపల్లి వెంటయ్య, సుంకరిలక్ష్మయ్య ముంగ్దంపూడి రాములు, తూము నారాయణ మని కొండనర్సింలుగార్లు సాధారణసభ్యులు

పైసంఘము ఏర్పాటుతరువాత విక్రమనామ సం॥ర చైత్ర బ ౧౦ గురువారమునాడు సాయంకాలము ౪గంటలకు శ్రీయుత మిట్టాలక్ష్మినర్సయ్యగారి అధిపత్యమున శ్రీపతిరంగయ్యగారి భవనమునందు సభజరిపి ఆలోచించిన విషయాన్ని సభవారు నిరసించిరి.

చాదరుఘాటులో

ఇదేరోజు మున్నూరుకాపు సంస్థాపనగురించి శ్రీయుత పర్వతాలు వెంకయ్యగారిగృహమందు కొందరు కులపెద్దలు కూడి ఆలోచించి గాని సరియైనంతమంది సభ్యులు రానికారణమున రాబోవుసోమవారము ౨౨ తారీఖునాడు సాయంకాలము ౬గంటలకు మరల సభ సమావేశము జరుపుటకు నిశ్చయింపబడినది

అసోసియేటెడు ప్రెస్‌వారి వార్త

సికిందాబాదు ఆంధ్రజన తాత్కాలిక సంఘ కార్యదర్శిగారి ఖండన

ఇటీవల కొన్ని స్థానికపత్రికలలో సికిందాబాదు ఆంధ్రజనసంఘమునుగురించి ఒకవార్త అసోసియేటెడు ప్రెస్‌వారు ప్రకటించినారు అందు శ్రీ సాళ్వేయరామయ్యగారి అధ్యక్షతన ఒక సమావేశము జరిగి, అందు సికింద్రాబాదుజిల్లా ఆంధ్రమహాసభ జరుప నిశ్చయించిరనియును, ఆసభకు టంగుటూరి ప్రకాశము పంతులుగారు, బెజవాడ గోపాలరెడ్డిగారు మొదలగు భారతీయాంధ్ర ప్రముఖులు ఆహ్వానింపబడనున్నట్లును గలదు. ఆవార్త పూర్తిగా అసత్యము.

విక్రమసంవత్సర వైశాఖ బ॥ (౧౨-౫-౪౦) ఆదివారము సికింద్రాబాదు ఆంధ్రజనసంఘము సమావేశమై సంఘ నిబంధనలు సిద్ధపరచుటకై దిగువ ఉపసంఘముమాత్రమే ఎన్నుకొనబడెను శ్రీయుతులు సాళ్వేయరామయ్య (అధ్యక్షులు), బి. ఆర్. చారి, ఎస్. శ్యామారావు, బి.కె. వాసుదేవ మొదల్యారు, అనంతులరంగస్వామి, బి. ఎస్. దేవేంద్ర, ఆదే దత్తాత్రేయశర్మ, వట్టికోట అళ్వారుస్వామి (కార్యదర్శి) గార్లు అంతేకాని అసోసియేటెడు ప్రెస్‌వారు ప్రకటించిన విషయము సరియైనదికాదు కావున పాఠకులు గమనింతురుగాక ఇకముందు బాధ్యతగలవారితో బాధ్యతగల అసోసియేటెడు ప్రెస్‌వారు కలిసి, బాధ్యతనుగుర్తించి వార్తాప్రచురణ మొనర్తురని నమ్ముచున్నాము.

సికింద్రాబాదు
వి. వైశాఖ బ॥

ఇట్లు
వట్టికోట అళ్వారుస్వామి
కార్యదర్శి
ఆంధ్రజన తాత్కాలికసంఘము

ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంఘము

హైదరాబాదు(దక్కన్), తేది ౧౫ ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంఘముయొక్క క్రొత్త నిబంధనావళి ప్రకారము అధ్యక్షుని ఎన్నిక ౧౯౪౦జూను ౧౬వ తేదీ జరుగనున్నది

మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్‌యొక్క శాఖలను అన్నిచోట్లను స్థాపించి ముస్లిం జనసామాన్యములో రాజకీయ ప్రబోధము కలిగించుటకై గుల్బర్గా చుట్టు పట్టుల నున్న తాలూకాలలోను గ్రామాలలోను సంచారముచేయుటకై సైకిళ్ళపై బయలుదేరిన అబ్దుల్ వహీద్ నిరాజా మున్నగు వాల్గురు ముసల్మానులు గుల్బర్గాజిల్లాలోని ౧౯ చోట్ల తిరిగివచ్చి తిరుగ ౨౨వ తేదీ గుల్బర్గాకు చేరిరి. మొత్తము ౧౨శాఖాసంఘములను స్థాపించిరి.

బాబెహుకూమత్ సమావేశము

హైదరాబాదు(దక్కన్), తిరుగా బాబెహుకూమతు సమావేశమొకటి తే॥ ౧౫వ తేదీనాడు, (రైట్ ఆనరబిల్ సర్ అక్బర్ హైదరీగారు మదరాసునుండి తిరిగివచ్చినరెండవరోజు) జరిగెను. సభ్యులందరును హాజరైరి. ఒక్క రాజా శ్యాంరాజాబహాదరుగారు మాత్రము సెలవుపైనుండిరి.

హైదరాబాదు బజారు ధరలు

తేది ౨౧-౬-౪౦

పల్లా ౧కి ౧౨౦ సేర్లతూకము.
ధరలన్నీ హాలీక

విద్యము	పల్లా ౧కి ధర		
	రూ	అ	పై
కిచిడీ సాంబళ్లు	౨౧	నుంచి	
	౨౨	౬	వరకు
సంబళ్లు	౨౨	౮	౦
ఢిల్లీభోగాలు	౨౦	౦	౦
రాంసాగర్లు	౧౯	౦	౦
నావక్రోం	౨౧	౦	౦
ఆరాక్కటి	౧౯	౬	౦
కోనాముణి	౧౬	౦	౦
బుడమలు	౧౩	౬	౦
జీరాకది	౧౩	౪	౦
గోధుమలు			
కట్సీ	౧౬	౧౨	౦
లక్ష్మి	౧౬	౦	౦
పోటియా	౧౩	౬	౦
ఎర్రగోధుమలు	౧౫	౦	౦
జొన్నలు			
తెల్లజొన్నలు	౧౦	౧౨	౦
పచ్చజొన్నలు	౯	౬	౦
మడికట్టుజొన్నలు	౯	౦	౦
సెనగలు	౧౪	౨	౦
కందులు	౧౦-౧౨-౦ నుంచి		
	౧౨-౧౨-౦ వరకు		
మినుములు	౧౭	౧౨	౦
అలసలు	౧౨	౧౨	౦
సజ్జలు	౧౦	౬	౦
కుసుములు	౬	౪	౦
పప్పు			
సెనగపప్పు	౧౩	౧౨	౦
కంది ,,	౧౭	౬	౦
నీరిసెనగ ,,	౨౩	౦	౦
అలసె ,,	౧౫	౪	౦
మినప ,,	౨౪	౬	౦
పెసర ,,	౨౨ మొదలు		
	౨౪ వరకు		
బెల్లము	౧౫	౦	౦
ఉప్పు	౧౩	౦	౦
ఉల్లిగడ్డ	౨	౦	౦
మిరపకాయలు	౨౫ నుంచి ౩౦ వరకు		
చక్కెర మణుగు (౪౦ సే)			
జావా ,, ,,	౧౫	౧౨	౦
బొంబాయి ,, ,,	౧౫	౩	౦
మద్రాసు ,, ,,	౧౫	౪	౦
నిజామాబాదు ,, ,,	౧౫	౪	౦
ఎర్రచక్కెర ,, (౧౨సే)	౩	౬	౦
దరాచక్కెర ,, (౪౦ సే)	౧౭	౬	౦
లింగ్ల్ ,, ౧౨సే	౨	౧౦	౦
అల్లం ,, ,,	౨	౧౨	౦
మణుగు ౧౨ సే			
కొబ్బెరనూనె	౪	౧౨	౦
కుసుమనూనె ,,	౩	౧౪	౦
నువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుసెనగనూనె ,,	౩	౬	౦
పుంటినూనె ,,			
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి			
తెల్లది ,,	౪	౩	౦
పచ్చది ,,	౩	౯	౦
నెయ్యి మణుగు ౪౦ సే			
నిజరునెయ్యి ,, ,,	౪౫	౦	౦
తెలంగానా ,, ,,	౪౦	౦	౦
వనస్పతి డబ్బా ౧కి	౧౧	౨	౦
బంగారు తు ౧కి	౫౩	౬	౦
వెండి ౧౦౦ తు	౩౨	౬	౦
తు ౧కి	౦	౧౦	౯
వక్కలు ౧కల్లాసు రూ	౨౬	౪	౦
కారకం			
హాలీకల్లాలు	౧౭	౧౧	౦
కల్లాసు హాలీ	౧౭	౯	౦
ఆముదాలు బస్తా	౧౩	౦	౦
వేరుసెనగ			
బుడ్లు మణుగు	౧౩	౦	౦
పప్పు పల్లాకి	౧౭	౦	౦

గమనిక. —

౧. ధరలు తెలియవచ్చినంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము, అయినను ఏమైనపొరపాటు వచ్చిన దానికి పత్రికవారు బాధ్యులుకాజాలరు.

౨. నగరాలలో జిల్లాలలో వ్యాపారస్థులు పేటలలోని గొప్పవర్తకులు తమదుకాణముల ప్రకటనలు మాపత్రికలో వేసికొనిన వారి వ్యాపారానికి మంచి ప్రోత్సాహము కలుగును.

యుద్ధములో మ.ఘ.వ. నిజాంప్రభువుగారి విమానదళము యొక్క ఘనత

హైదరాబాదు(దక్కన్) తిరుగా మ. ఘ. వ. నిజాం ప్రభుత్వప్రకటన శాఖవారు ఈ యుద్ధములో బ్రిటిషువారికి తోడ్పడుటకై మ.ఘ.వ. నిజాంప్రభువుగారిచ్చిన విరాళమునుండి ఏర్పాటు చేయబడిన హైదరాబాదు యుద్ధ విమానదళముయొక్క అధిపతి నుండి వచ్చిన ౧౯౪౦ మే ౨౨ తేదీ నాటి తీఖలోనుండి ఈక్రింది భాగము ప్రకటన చేసినారు —

“ఈ దళము ‘నెం ౧౧౧౦’ హైదరాబాదు దళముగ పేరుపెట్టబడినందులకు ఎంతసంతోషించుచున్నదో ఆసంగతి మ.ఘ.వ. నిజాంప్రభువుగారు తెలిసికొనవలెనని సేవచాలా ఉత్సాహ పడుచున్నాను ఈదళము ఈయుద్ధములో యుద్ధముచేసి మంచిప్రఖ్యాతి గాంచినదని తెలిసికొని మ.ఘ.వ. నిజాంప్రభువుగారు సంతోషింతురని నేను తలచుచున్నాను. ౧౯౪౦ మే ౧౪వ తేదీనాడు మిత్రమండలితో జర్మనుయుద్ధము ఓడలపై బాంబులను విజయవంతముగా వేసి ప్రప్రథమమున మేము గౌరవము పొందితిమి అదిమొదలుకొని మేము జర్మనువారివలెనే చేసిన ఘనకార్యములకై ఇంతవరకు అనేక బహుమానములను సంపాదించినాము ఇంతవరకు మా విమానదళము రెండు ‘డిస్టింగ్విష్డ్ ఫ్లయింగు క్రాసు’లను, ఒక ‘డిస్టింగ్విష్డ్ ఫ్లయింగు క్రాస్ బారును, మూడు డిస్టింగ్విష్డ్ ఫ్లయింగు మెడలు’లను సంపాదించగలిగినది, ఈ సందర్భములో మ.ఘ.వ. నిజాంప్రభువుగారికి నెం ౧౧౧౦ హైదరాబాదు విమానదళముయొక్క యుద్ధచర్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొనుచుండవలెనని కుతూహలమున్నచో అప్పుడప్పుడు వివరములను నివేదికగా తెలుపుటకు ఏర్పాటుచేయుటకు ఆసక్తులము”

ఢిల్లీనుండి కొద్దిరోజులక్రింద హైదరాబాదునుగురించి చేసిన హిందూస్తాని బ్రాడ్‌కాస్టులో చేసిన విరుద్ధప్రచారమునకు ఈజాబులో కొంతవరకు సమాధానముగలదు, దానికి హైదరాబాదుస్టేటు బ్రాడ్‌కాస్టింగు స్టేషనునుండి తగిన సమాధాన మీయబడినది. ఈలోగా మ.ఘ.వ. నిజాంప్రభువుగారు హైదరాబాదు విమాన దళమునకు మరియొక ౫౦౦౦౦ పౌనుల మొత్తమును ఇచ్చినారు.

నిర్మాణశాఖకు క్రొత్తమంత్రి

హైద్రాబాదు (దక్కను) తీరుగా ను ఘ. శ్రీ నిజాంప్రభుత్వపు నిర్మాణశాఖ మంత్రియగు రాజా శ్యామరాజ్ రాజ్వంత్ బహాదర్ గారి అధికారకాలము ౧౯౪౦ మే ౩౧వ తేదితో సమాప్తికెంమచున్నది ఈసందర్భమున ను , , ళ నిజాంప్రభువుగారు వారిసేవను ప్రశంసించుచు, వారు ఆనాటినుండి విరమించుకొనుటకు అనుజ్ఞనిచ్చినారు వారిస్థానమందు రాజా ధర్మకరణ్ బహదర్ హెచ్ సియ్య గారు బాహుకూమత్ సభ్యులుగా నియుక్తులైనారు, వీరు కీ. శే. రాజా మురళీమనోహరుగారి కుమారుడు వీరు మూడేండ్లకాలము నిర్మాణశాఖ మంత్రిగా నుండగలరు. ఆపనిలో ౧౯౪౦ జూను ౧వ తేదినాడు ప్రవేశించగలరు

సదాశివపేటలో హిందూబాల్యవివాహ నిషేధ విరుద్ధ తీర్మానము

సదాశివపేట, తీరు ౧౯ ౧౯–౫–౪౦ తేదీన మెదకుజిల్లా సదాశివపేటలో శ్రీరామమందిరమున సుమారు (౫౦౦) వందల పౌరులు సమావేశమైరి, పుష్పగిరి జగద్గురు శ్రీ శ్రీ శంకరాచార్యులవారి యాస్థాన పండితులగు న్యాయవిద్యా ప్రవీణేత్యాది బిరుదాంకితులు బ్రహ్మశ్రీ అంజనీపూడి నరసింహశాస్త్రిగారు హైందవుల వివాహమును గురించి శాస్త్రము ననుసరించి యానుకూలముగ నుపన్యసింప సభికులంద రేకగ్రీవముగ "హిందూబాలికా వివాహనిషేధ శాసన మనర్థదాయకమనియు, శాస్త్రవిచార విరుద్ధము గావున ప్రభుత్వమువా రంగీకరించ వలదనియు, నంగీకరించిన తరువాత సనాతనధర్మమునకు సభ శాసనంఖ్యాపనము జరిగి క్రింద వ్రాయబడిన యాధికారవర్గ మెన్నుకొనబడెను.—

అధ్యక్షులు— ... ఘామన్నగుప్తగారు,
ఉపాధ్యక్షులు— మాదిశెట్టి వీరయ్యగుప్తగారు,
కార్యదర్శులు— గోవిందరావు రామదాస్ గారు
కోశాధ్యక్షులు— మల్లికార్జున నారాయణగారు
కార్యనిర్వాహకులు— ౧ మన్యాల రామకృష్ణయ్య
౨ కాచం మాణయ్యగారు,
౩ సిందోలు వీరప్పగారు
౪ జోశ్యుల రాజయ్యగారు
౫ కొత్రికె గోవిందుగారు

జమాబంది సూర్యాపేట రైతులమొఱ

(ఏ. వి)

ఈసంవత్సరము సూర్యాపేట జమాబంది అఖుఖుర్ద్దావలరకే అయినదికాని దువ్వంతొలుకు దారుగారు జమాబందిచేయుటచే రైతులు యెన్నొకప్రమాదములకు గురియయినారు వాటివివరములక్రింద గలవు

౧ చెరువుకుంట తెగిపోయినప్పటికి సర్కారుచే చెరువు బాగుచేసుకొను బాధ్యత రైతులే కలదని పన్ను వేయబడెను.

౨ భూమి దొబ్బిపోదవుండి పెనుకటినుంచి పన్ను మాఫీయివ్వబడినప్పటికి నేను మాఫీచేయనని ఈసంవత్సరముపన్ను కట్టబడెను,

౩ తరిభూమిలో వర్షములేక చలుకలు సేద్యముచేసితే ఇతరభూములకు మాఫీయిచ్చి దీనికియివ్వకపోయెను

౪ చాలభూములు పట్టాయున్నవారలు రాజీనామా ఇచ్చెదలని ఉంటుంవని పన్నులు వేయబడెను.

౫ పట్వారి గిర్దావరిత్కీకు నమ్మవగినదికాదని మ్యాఫీలు యివ్వలేదు,

౬ ఈసంవత్సరము యివ్వబడిన తక్కావులపు మాఫీలు సక్రమముగా యివ్వకపోవుట బాగాయదుకొని ఆందవరాను అయాకట్టు అని సరఖాస్తు యిచ్చినప్పటికి వినకపోయెను.

విషయములను విమర్శించి న్యాయము కలుగజేయవలయునని ప్రతివారు మురాఫా చేయుటలో ఖర్చులు కష్టములయొక్క ఈవిషయము మాఖుసుసారి మందిలాధికారికి దరఖాస్తులు పంపుకున్నారు,

దువ్వంతొలుకుదారుగారు కఠినముగ మాటలాడిరు. రైతుల విజ్ఞప్తులకైన సానుభూతి గానింపకపోవుటచే యెక్కువ ఆలజడి కలిగినది. తాలుకాయందులో ప్రభుత్వమువారు మందలాధికారులు రైతులయొక్క కష్టసానుభూతి కనకరము మూపెదరని కోరుచున్నాము.

సుప్రసిద్ధ క్రికెటు యోధుని అకాల మరణము

రాజకోట, మే ౨౧

ప్రపంచ సుప్రసిద్ధ క్రికెటుయోధుడు లాలా అమర్సింగుగారు నెడుదయమున జామనగరులో క్రికెటర్లకుటీరమను తనగృహమందు నిమోనియా వల్ల చనిపోయిరి

జబ్బలుపూరులో ఆయుధ ధారణమును నిషేధించుట

నాగపూరు మే ౨౦

"జబ్బలుపూరు పురపాలకసంఘపు సరిహద్దు లలోపల నగరంలో సెప్టెంబరు ౨౦వ తేదివరకు యెవరును కర్రలు కత్తులు మొదలైనవాటిని ధరించి వీధులలో తిరుగకూడదు. ఈపట్టణంలో హిందువులకు ముస్లిములకు విరోధభావాలు చాలా అధికముగానున్నవి ఈమధ్య జరిగిన కొట్లాటలో ౨౦మందికి గాయాలుతగిలినవి" అని ప్రభుత్వము వారు ప్రకటించారు ౨౨-౩-౪౦వ తేదిని మొదట యీయాజ్ఞనువు చేయబడెను దానిని మరు ౨౩-౯-౪౦ వరకు పొడిగించినారు

బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ సభ

కలకత్తా, మే ౨౦

భారత కాంగ్రెసు కార్యసంఘమువారిచేత అప్రు చేయబడిన బెంగాలురాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘసభ నేడు జరిగినది ఈనెల౨౫,౨౬ తేదులలో ఢక్కాలో జరుగనున్న రాష్ట్రీయ కాంగ్రెసుసంఘసభకు అధ్యక్షులుగా ప్రొఫెసరు జ్యోతిషచంద్రఘోషు గారిని స్త్రీల సభకు అధ్యక్షురాలుగా శ్రీమతి హేమప్రభామజుందారు గారిని కార్మికసభకు అధ్యక్షుడుగా నిశరేంద్ర దత్తమజుందారుగారిని యెన్నుకొనిరి. ఇప్పటివరకు యీసభకు ౧౩౬౩మందిని సభ్యులు మండల కాంగ్రెసు సంఘములవారు ప్రతినిధులనుగా యెన్నుకొనిరి.

కాంగ్రెసువారలు ఇష్టమువచ్చినట్లు పలుకరాదు

కాంగ్రెసు కార్యదర్శి విజ్ఞాపనము

అలహాబాదు మే ౨౧

ఎంత గొప్పవారైనను కాంగ్రెసునాయకులు ప్రస్తుత విషమపరిస్థితి విషయమై తమ అభిప్రాయములను ప్రకటించరాదని కాంగ్రెసు కార్యదర్శి ఆచార్య కృపాలనీగారు తెలిపిరి ఆయన యిట్లుచెప్పెను,-కాంగ్రెసు మహాసభవారు తమ అభిప్రాయమును రామఘురులో ప్రకటించియుండిరి అతిర్మానానుసారము గాంధిమహాత్ముడు ఒక సత్యాగ్రహ ప్రణాళికను తేళముయెయుట నుంచెను అప్రణాళిక కాంగ్రెసు కార్యసంఘము వారిచే నామోదింపబడియుండెను అప్రణాళికను ప్రజలు అమలుపరచుచున్నారు రామఘురు తీర్మానము, అతీర్మానానుసారము తయారు చేయబడిన కార్యవిధానము నిలిచియున్నంతవరకు ఎంతగొప్ప కాంగ్రెసువాడునైనను రేదేశప్రజలదృష్టిలను యితరవిషయములకు సంభయములు లిగించుమాటలుగాని చెప్పరాదు, ఇప్పుడు అవలంబింపబడుచున్న కార్యక్రమము మార్చవలెననో మహాత్ముడుగాని, వర్కింగుకమిటీగాని ఉత్తరువులు గావించురు.

కాంగ్రెసు శాసనసభ్యునికి శిక్ష

ఆగ్రా మే ౨౧

ఫిరోజాబాదు కాంగ్రెసు శాసనసభ్యుడగు రామచంద్ర పలివాలుగారికి ౧ సంవత్సరము శిక్ష ౪౦౦ రూపాయిలు జుర్మానా విధింపబడెను జుర్మానాకట్టనిచో ఆయన మరి ఆరునెలలు శిక్ష అనుభవించవలెను! యుద్ధప్రతికూలోపన్యాసము సకుగాను ఈశిక్ష డిఫెన్సుఆఫ్ఇండియా అక్టుక్రింద విధింపబడెను

రాజకోట రాజ్యాంగ విధానము

దివాను వాగ్దానము

రాజకోట, మే ౨౩

ప్రజలు సంపూర్ణముగా తోడ్పడిచో ఈసంవత్సరాంతములోగానే ది॥ శే॥ సర్ లేఖరాజాగారి సమయమున అమలులోనుండిన రాజ్యాంగ విధానముకంటె రాజ్యాంగవిధానము సంస్థానములో అమలుజరుపబడునని రాజకోట దివాను గారు చెప్పిరి.

కలకత్తా రక్షణకు సైనికదళం

కలకత్తా, మే ౨౦

కలకత్తారక్షణకు ఒక సైనికదళమునుఏర్పాటుచేయుటకు నిర్ణయమైనది అచ్చముగా బెంగాలీలుమాత్రమే ఈదళములో చేరుటకు వీలుండును కోస్తాపట్టణములకు బొంబాయి మద్రాసు కరాచీలకుకూడ ఇట్టిదళముల నేర్పాటుచేయుమాట యోచనలోఉన్నది.

హైదరాబాదుకు ముస్లింవిద్యా విచారణ ఉపసంఘమురాక

పోయిన డిసెంబరులో కలకత్తాలో నవాబ్ కమాల్‌యారుజంగుగారి అధ్యక్షతన జరిగిన ముస్లింవిద్యా మహాసభవారు వర్గావిధానము నిరసించి ముసల్మానుల సంస్కృతికి భంగముకలుగకుండ కాపాడునట్టి విధానమును ఆలోచించి నిర్ణయించుటకై ఒక ఉపసంఘమును నియమించియుండిరిగదా! అఉపసంఘమునకు అందరును తోడ్పడవలెనని అఖిలభారత ముస్లీగు కార్యదర్శి నవాబుజాదా లియాకతలీఖాన్‌గారురాష్ట్రీయ ముస్లింలీగులకన్నిటికిని లేఖలుపంపినారు

ఈ ఉపసంఘములో బెంగాలు అసెంబ్లీస్పీకరగు ఖాన్‌బహాదర్ అజీజుల్‌హక్ గారును, కలకత్తా విద్యాపీఠపు వైస్ ఛాన్సెలరున్ను, ప్రొఫెసర్ అబ్దుల్ అజీజ్ పూరిగారును, ప్రొఫెసర్ అబ్దుల్ మజీదు ఖురేషిగారును, మౌల్వీ సెఖు అబ్దుల్ గనీ గారునుగలరు వీరలు దక్షిణభారతదేశములో సంచారమునకై మేంగళవారము బయలుదేరి మే ౨౭వతే ది హైదరాబాదు(దక్కన్) నగరమునకు చేరగలరు మే ౨౯వతేది మదరాసుకుపోయెదరు తాతానగరు నాగపూరు, వర్ధా, లోనవాలా, పూనా హైదరాబాదు, మద్రాసు పాండిచేరి, చిదంబరం, కోయంబత్తూరు కాలికట్టు, కొచ్చిన, బెంగుళూరు వాల్తేరు, కటకం మొదలగు చోటులనుదర్శించి జూను ౨౦వ తేదికి కలకత్తాకు పోయెదరు

ఈసంఘముఖర్చులను భరించెదననిన కమాల్ యార్ జంగుగారు అప్పుడే రూ౧౦,౦౦౦ లిచ్చినారు ఇంకను ఇవ్వనున్నారు,

మా సినిమా పేజి

తెలుగు చిత్రములకు శిక స్థానము గాపించుచున్నది

★ చండిక ★

వాహిని పిక్చర్స్-నిర్మాతలు

చండిక వాహినిపిక్చర్ నిర్మాతలు
పర్యవేక్షణము శ్రీ వరుమూరి సుబ్బారావు.
దర్శకుడు ఆర్ ప్రకాశ్
కవి డాక్టర్ నందూరు శివరావు
చిత్రము. ౧౫౫౦౦, అడుగులు
డిస్ట్రిబ్యూటర్స్ సరస్వతీటాకీస్
లిమిటెడ్. బెజవాడ

భారత స్త్రీల స్వాతంత్ర్య ప్రదర్శనానికి, ఆనాడినుంచి పవిత్రంగా పరిగణింపబడే మాంగల్యములోని ఆనమానపవిత్రతను యిదివిధ్వంసం నూర్జహాన్ ప్రభ్విణిగా రాజు పక్కనమాడి రాణికానేరలేదు చండిక అత్యంతవుధ రాజకాంక్షలో తన భర్తసదనాన్ను సామ్రాజ్యమును కళంకితము చేసుకోలేదు ఆమె ఇంగ్లనాటకచక్రవర్తి షేక్స్పియార్ మహాకవి వ్రాసిన "Macbeth" (మాక్‌బెత్) నాటకములో మాక్‌బెత్, భార్య డంకన్ రాజును, హత్యగావించి రాజరికముగ్రహింపుమని తన భర్తను మంత్రాంగ ముపదేశించినట్లు, చండికకూడా తన భర్త రాణా కాగోరను విశేషించి ఆమె రాణి కావలెనని గాఢమైనవాంఛ, మంత్రుల చేతులలోని కీలుబొమ్మలైన రాజులు తంటాలని, ... కర్షకులు పరిగణించక విషయవిలాస లోలురగు రాజులుండుటకంటె లేకుండుటె మంచిదని ఆమె అశయము.

వందల సంవత్సరాలనాటికని తెలుస్తుంది ప్రజాభిప్రాయల ననుసరించి నిర్వహించబడవలసిన ప్రభుత్వము రాజరికములో— అరుష్ఠంబాల

౧ చండిక - విరహస్నాన పాటలమాయిన ము... ఒక అహ్వానించినపుడు రెండు కస్తులు కలుసుకోంటవి తరువాత Shot లలో పేరుల్లు నడినిదాటడం ముఖ్యమైన Sequences వస్తూ తరువాత Switch back systemను అనుకరించి వెనుకటి సీనావస్తుంది కర, అమెరికన్ వైరక్టర్లు, వార్నర్‌బ్రదర్స్ చిత్రములలో యీ Switch back system ను అంగీకరించి ఉపయోగించినా, చాలామంది డైరెక్టర్లు యీ Sequence వల్ల చూపరులలో ఆకర్షణ తగ్గుతుందని అభిప్రాయపడుతున్నారు. (ఇంకాఉన్నది)

★

మాంత్రిక గృహము

కమల మువీటోన్ వారిసేత

అనేక గాలివానలు, సుపానులు ... బిన ఆ నౌకను అధిపతి జబు అనేక పులతో ... వను, క్రౌర్యముమున్నవి పంజాల్లో సరసుల లోని ... అంగరుపడి తెరచాపలు ఎగయుతట్టి ... స్వేచ్ఛావిహారము ప్రారంభించినారు కుమార్, నూతనముగ అనేకమంది చేర్పడిన నూతన ప్రదమో ... ఆయాత్ర యొచ్చటికి, అధికారి అధికారి విముఖత్వముతో నిరాశాపూరితుడైనాడు అనేకులలోని కాకరులందరు సముద్రపు కోరలనుండి ఒహమకొరింపబడిన ... సముగవచ్చి మున్న తన విన్న తనపు అమానుష సైయమములతో కుమారుడు ఆక్రమించినాడు.

జబ్బు కరిణకిత్సకు ... అనేకమారులు గురియైనాడు ప్రాణత్యాగ మొనరింపనున్న యొకానొక సమయమున కుమారుడు రక్షించినాడు

ఒకనాటిరాత్రి ఒక టమ్ములలో జబ్బు నౌక మీద యొక యువన స్త్రీని బలాత్కరింప యత్నించుట వారు చూచినాడు. కుమార్ మున్న, అధిపతి దుర్మార్గమును ప్రతిఘటించినాడు తుదకు

కోపోద్రిక్తుండైనాడి ... సాతో సంభవించగ నతియువతి ఆధిపతి కట్టడిమండి త్రవ్వించుకొని ఓడరసముద్రములో దుముకి, ప్రాణావిరణముగా ఈదుకొని ...

ప్రాచీనవిశ్వవ ఉన్నా కిలను, ఎడన తన ముందు మొగ్గలోన, విరిగిన కొయ్యలలోను నిలుపుకొని నీది ఒకోట అక్కడ వసిస్తుంది శ్వేతవస్త్రము లు ధరించిన స్త్రీ. ఆమెహృదయము, మనసు, మి

క్కిలి కృశించి తీవ్రతరమైన ఆవేదనకు గురియైనది ఆమాంత్రిక గృహాధిపతి-రంభు అతనుయింద్రజాలికుడు గాలికోడను మాటాడును. షాక అతడినిమున్న వచట్లు మాంత్రికశాస్త్రిమునుపరిపంచ గ్రహించి అభినివేశముపొందిన ఆ స్త్రీ రంభును నశింపజేసి తనవిముక్తిని పొందగోరుచుండి

అదృష్టరేఖ ఒలియుచేత కుమారిమున్న అతీరమునను వచ్చినారు.

అక్కడ వింతలు,విస్మయములుగాంచి విశ్రాంతుడైనా తన అనుచరులవలన నారిరాక గ్రహించి, నారిని బందిచేయుంచినారట జబ్బు

కుమార్ జబ్బును దయమకొ్ట్రమటను మానిన స్వార్థసాహసములు జబ్బు సన్నిహితన్నుగడల గావించిన విచిత్రకల్పనలు అత్యద్భుతములు. కామిని సౌందర్యమును గాంచిపరవశుడైన నౌకాధిపతి, జబ్బు మ. యోష్లు పన్నాగవింపబడినది, కుమార్, ధైర్యసాహసములు ధగ్గము గోష్ట్లు బహూకరింపబడినది,

"Only the brave deserve the fair" అనేన్యాయం ధ్రువపరుస్తున్నది.

ఈచిత్రము మే ౩౦ గురువారంనుంచి రాజమహల్ (పూర్వపువెస్టెండు) నందు ప్రారంభమగును.

★

నాగరికవివాహములో ఒక భంగిమము

యూరపు స్వయముగా ప్రజాటవనమ జరగటం, ప్రజలలో భర్త విజ్ఞానం సహజపరివర్తనాలు. కాని చండిక ఆధ్కార పాశము ... తరిగోనవాడు, ... మచేతగాని ... వ్యామోహము చేతగాని, ప్రారంభించినను సలఘటన వినుతియు మ, అట్టిప్రసం కంకోశములపై, దుష్ట ప్రభువుల రుధిరప్రవాహములపై సిర్మింపదలచినది ప్రత్యేణి సింహాసనమా? లేక అపక్వ ప్రభుత్వ స్థాపనమా? రెండిటి తేలలేదు... సందేహం.

సినాటెక్ హైలైట్!

కథయొక్కగవ (First rule in Spect actual or pantomime) గాక్రంటే కథలో Tempo తగ్గుతుందని అనుభవజ్ఞులు చెప్పుతారు ప్రవేశపెట్టదలచిన పాత్రలను, సన్నివేశాలను ఆకర్షణీయంగాను, తెలివిగాను, ధైర్యంగాను, ప్రవేశపెట్టాలి. మొదటి Pan rama shot, (నిటిమయ చంద్రుడు) తరువాత Sequence లోని నాటికి నేపదౌచిత్యం నిరూపించ లేదనిపిస్తున్నది.

Continuity,

మొదటినుంచి చివరివరకు స్వాభావికంగాను హెచ్చుతగ్గులు లేకుండాను యుండవలెను

నాగరిక వివాహములోని నొక భంగిమము

ఆధారాలు;

పెరిది తక్రియ వంశంవారు యిప్పటి నైజాం రాష్ట్రంలోని పురగిరిలో (నలగొండ జిల్లాలో) యుండినొన్నట్లు తెలుస్తుంది వీరిపూర్వులుమహాసత్వసంపన్నులు, యుద్ధరంగములో శత్రువుపు టింపుట లేక కదనవిహారమునకు ఆశువులు పణముసగటదప్పు యితరములు యెరుగరు మలచు రుడు వీరియిష్టదైవతము ఈకథ రమారమి ఎనిమిది

ఆసిఫాబాదులో (౧౪౪)వ సూత్రమును తొలగించుట

ఆసిఫాబాదు, తీరు ౧౬

ఆసిఫాబాదులో అంతకుల ... శాంతిచేకూర్చ కొవాదుటవ్లే తీరు ...నుండి ౧౬వ తేదీవరకు జాబితా ఫౌజ్దారీలోని (౧౪౪)వ సూత్రము ప్రవేశపెట్టబడియుండెనుగదా ఆది తీరుగతవ తేదిన తొలగింపబడెనది ప్రస్తుతము ... శాంతిభద్రతలు యేర్పడినను, పోలీసువారి కాపలా మాత్ర మట్లేయున్నది.

లేడీ డాక్టరుకై ప్రజల కోరికలు

రైతులసభమునుండి లేడీ డాక్టరుకొరకు బహుకాలమునుండి ప్రభుత్వమునకు విన్నపములు సమర్పింపబడుచున్నవి కాని నేటివరకు ఫలితమేమియు లేదు ముఖ్యముగా స్త్రీలవ్యాధులందు పురుషులు చికిత్సలు చేయుచున్నారు

ఒక స్త్రీ మాసనంగపు అభియోగములో లేడీ డాక్టరు లేనందున తుదకు సివిల్ సర్జనుగారే ఆ స్త్రీని పరీక్షింపవలసివచ్చినది ఇది యటీవల జరిగినసంగతి. (ఆజంన్యూసు)

కాచిగూడ ఆర్యసమాజ్ వార్షికోత్సవము

హైద్రాబాదు ... కాచిగూడ ఆర్యసమాజము ... వార్షికోత్సవము ... సోమవార ... పురుకటించియుండిరి ... సబలన వార్షికోత్సవము ... పడుటకువీలులేకపోయినను ... ఆలసించకవలెను, ముందుజరుపబడు ... కార్యక్రమాలకు తెలుపబడును—

(మంత్రి)

సంవత్సరము చందా
[illegible]
బ్రిటిష్ఇండియాలో
సంవత్సరచందా
[illegible]
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

Volume 15 | **Hyderabad-Dn.** | **Monday 27 May 1940** | **Number 7**

ఆంధ్రవాఙ్మయసేవాసమితి కార్యస్థానచర్చ

సర్వసభ్య సమావేశ తీర్మానము

(స్వకీయ విలేఖరి)

బూర్గంపాడు, [illegible]

ఈసమితి కార్యస్థానమునుగురించి చెల రేగుచున్న వివాదమును చర్చించి పరిష్కరించుటకు సర్వసభ్యసమావేశము జరుపబడినది. [illegible] కార్యనిర్వాహకసభ్యులను [illegible] సభ్యులను [illegible] శ్రీ [illegible] విశ్వనాథరావుగారు అధ్యక్షతవహించిరి. కార్యనిర్వాహకసభ్యుల యనుమతిపొంది కార్యస్థానము మార్పుటచే [illegible] శ్రీ ఇంద్రకంటి వేంకటరమణయ్యగారు వ్యవస్థాపకుని హోదాలో [illegible] ఉత్తరప్రత్యుత్తరములు చదువబడెను. [illegible] కార్యస్థాన వివాదముగురించియే [illegible] తీవ్రచర్చలు జరిగెను. కార్యస్థానము [illegible] కార్యనిర్వాహకసభ్యుల లిఖితపూర్వక అంగీకారమును [illegible] కార్యస్థానమును [illegible] కార్యస్థానము మార్చుట [illegible] శ్రీ వేంకటరమణయ్యగారు వ్రాసిన యుత్తరముల [illegible] అనవసరమై [illegible] సభ్యులకు కష్టముకలిగించునవిగాయున్నవనియు, పత్రికలందుకూడ అనవసరవివాదమును పెంచిరనియు సభ్యులభిప్రాయపడిరి. [illegible] సభ్యులలో అసహ్యభావమును కల్పించినవని ఈసమావేశమున తేలినది. కార్యస్థానమునకు స్థిరభవనము తయారైనపిమ్మట అక్కడ కార్యస్థానము చిరస్థాయిగానుంచుటకు నిశ్చయింపబడినది. తదనంతరము నూతనఎన్నికలు జరుపబడగా శ్రీ [illegible] విశ్వనాథరావుగారినే వరల అధ్యక్షులుగాను శ్రీ గొట్టిపర్తి సుబ్బారావుగారిని ఉపాధ్యక్షులుగాను శ్రీ [illegible] శర్మగారిని కార్యదర్శిగాను ఎన్నుకొనిరి. [illegible] కార్యస్థానమున్నచోటనే [illegible] పనిచేయుటకు సంచికనియు [illegible] సమితికార్యక్రమము నిర్వహించవలెనని యు [illegible] సమితిసభ్యులందరు [illegible] అందులకు అంగీకరించిరి. [illegible] కార్యదర్శులుగ శ్రీముద్దుకూరు వేంకటప్పయ్య చౌదరిగారు (బూర్గంపాడు) శ్రీ [illegible] చంద్రశేఖరశాస్త్రిగారు (వెంకూరు) ఎన్నుకొనబడి వ్యవస్థాపకపదవి రద్దుపరచబడినది. [illegible] శ్రీ [illegible] వేంకటరత్నముగారు శ్రీ [illegible] రామారావుగారు [illegible] వేంకటరమణమూర్తి గారు [illegible] రావుగారు [illegible] నరసింహారావుగారు [illegible] గోపాలరావు [illegible] వేంకటరంగారావుగార్లు కార్యనిర్వాహకసభ్యులుగా ఎన్నుకోబడిరి. గౌరవసభ్యులు కార్యనిర్వాహకసభ్యులుగా ఎన్నుకొనబడగని తీర్మానించిరి. “[illegible]” సంపుటంనూతనస్వరలో ప్రచురింప తీర్మానించి [illegible] సమావేశము జయప్రదంగాజ [illegible]

పోలీసు అధికారి మరణము

ఏప్రిలు [illegible] తేదినాడు [illegible] మరణించిన జిల్లా పోలీసునవద్దాం సదర్ నాజిం అగు [illegible] అబ్దుల్లాషా గారి సేవను మెచ్చుచు నిజాం ప్రభుత్వమువారు చాల ప్రశంసించి విచారము వెల్లడించి గతించినవారి కుటుంబము వారికి సానుభూతి తెలుపు ఒకప్రకటన గావించినారు

విషాదప్రకటన

(హైదరాబాదు దక్కన్) సికింద్రాబాదు [illegible] సంస్థ [illegible] మహారాజా సర్ కిషన్‌ప్రసాద్ బహదర్ గారి మరణమునకు విషాదము తెల్పుచు తీర్మానమును ఆమోదించినది. [illegible] కిషన్‌ప్రసాదుగారు [illegible] గొప్పసహాయము చేసిరని చెప్పబడినది. కీర్తిశేషుని కుటుంబమునకు సానుభూతికూడ వెల్లడించబడినది

మిత్రమండలి విజయమునకై ప్రార్థనలు

ప ఘ ప ప్రభువుగారి ఫర్మాను

హైదరాబాదు (దక్కన్) [illegible] ప్రభువుగారు ఈక్రింది ఫర్మానా జారీ చేసినారు —

“[illegible] ప్రార్థనలు జరుపవలెను [illegible] ఒకవిజ్ఞప్తి చేసియుండిరి. భారతదేశప్రజలు ఏమతమువారైనను ఏకాగ్రతతో ఆరోజు [illegible] ప్రార్థనలు [illegible] శత్రువులతో ఘోరయుద్ధము [illegible] బ్రిటిషువారియొక్కయు మిత్రమండలివారియొక్కయు విజయమునకై ప్రార్థనలు సల్పుదురని నేను నమ్ముచున్నాను. ఈయుద్ధము ఎట్టి సదాశయములకై చేయబడుచున్నదో [illegible] తెలియును. కావున ఈరాత్రియందు [illegible] ప్రార్థనచేసి [illegible] భారతీయప్రజలు అనేక శతాబ్దములుగా సుఖపడుచున్నారో [illegible] ప్రభుత్వమునందు [illegible] భారతీయ సంస్థానములవిషయములలోకూడ బ్రిటిషుప్రభుత్వము [illegible] కావున [illegible] ప్రజలకు [illegible] అవశ్యము [illegible]”

మాంత్రిక గృహము

KHOONI JADUGAR ★

కమలా మూవిటోను వారి మాంత్రిక ★

భయానక దృశ్యములు, మాంత్రిక విస్మయములు చూచితీరవలెను. ఒడలు కంపింపజేయు సన్నివేశములు, రమణీయ ప్రణయగాథాపరివర్తనము

ఇంపైన పాటలు! ఆశ్చర్యముకలిగించును అద్భుతమైన సెట్టింగులు! శ్యాము ● [illegible] కన్వర్ ● ఉమ

AT THE RAJMAHAL Form 30th Thursday May 1940.

రాజమహాల్

30 గురువారం ప్రారంభము. అపూర్వశోభా సమన్వితము. మీరు తప్పక చూడవలెను

వంగపల్లి- ఆలేరులమధ్య రైలుమార్గము బాగగుట

[illegible] వర్షముల [illegible] ఈనెల [illegible] తేదీన [illegible] తెలియుచున్నది.

శ్రీ భూమానంద మండిప్పల హనుమంత రాజయోగిగారు

ఈ వైశాఖశుద్ధ గురువారము [illegible] 30-5-1940 రోజున శ్రీయుతు భూమానంద మండిప్పల హనుమంత [illegible] పాండిత్యగ్రామములు సికింద్రాబాదు [illegible] జరుపబడును [illegible]

ఇట్లు

[illegible] శిష్యమండలి

అఖిలభారత సంస్థానాల ముస్లింలీగు

పోయిన మార్చినెలలో [illegible] అఖిలభారత సంస్థానాల ముస్లిం లీగు [illegible] సభావేశము [illegible]

ఈలీగుయొక్క కేంద్ర కార్యాలయము [illegible] లో నుండును

క్రీస్టలి క్రయోష్‌క్లబ్బు

హైదరాబాదు(దక్కన్) [illegible]

క్రీస్టలిక్రయోష్‌క్లబ్బు సభ్యులందరు [illegible] తేదినాడు [illegible] క్లబ్బు [illegible] అధ్యక్షతన సమావేశమై మహారాజా సర్ కిషన్‌ప్రసాదుగారి మరణమునకు విచారము వెల్లడించు తీర్మానము ఆమోదించిరి.

"ఉదయభారతి" గురుకులం

తిరిగి జూన్ ౧౭వ తేదీ ప్రారంభం

గతవత్సరం కొంమంది విద్యార్థులు [illegible] హైదరాబాదునుండి వచ్చినవారు ముఖ్యమ హైదరాబాదు ఆంధ్రులు [illegible] ఉదయభారతికి పంపి స్వచ్ఛమయిన జాతీయ విద్యను నేర్పించుకొందురని మా కోరిక. ఈసంవత్సరం [illegible] విద్యార్థులను [illegible] ప్రవేశించవలసినవారు [illegible] ప్రవేశరుసుము ౫/-తో సహా దరఖాస్తుపంపి దరఖాస్తుచేసుకోవడం మంచిది

తెలుగు, హిందీ, ఇంగ్లీషు మరి యితరవిషయములు కొన్ని నేర్పబడును, [illegible] గురుకులంలో [illegible] స్వచ్ఛమైన [illegible] ఆరోగ్యకరమైన ఆహారం, [illegible] వ్యాయామం- వీటిలోకూడిన [illegible] విద్యాభ్యాసానికి [illegible] వివరాలకు వ్రాసి తెలుసుకోండి లేదా ఒకసారి దర్శించినా సరే

[illegible]

మాధవశర్మ, [illegible]
"ఉదయభారతి" [illegible]
కృష్ణాజిల్లా

దోర్నకల్లు అభియోగము విచారణ

సికింద్రాబాదు(దక్కన్) [illegible] దోర్నకల్లు స్టేషనువద్ద [illegible] తేదినాడు రైలుబండిలో [illegible] విచారణను తీర్చుటకువచ్చిన [illegible] కానిస్టేబిలును [illegible] జరిపి [illegible] నిజాం ప్రభువుగారి [illegible] విచారణ సికింద్రాబాదు [illegible] గురువారం వరకు వాయిదా [illegible]

నవాబు బహదూర్ యార్‌జంగ్ బహదర్

అఖిలసంస్థాన ముస్లింలీగు అధ్యక్షులగు నవాబు బహదూర్ యార్‌జంగు బహదర్ గారు [illegible] తేదీ హైదరాబాదుకు [illegible] వారికి ఘనమైన సన్మానము ఒసగబడెను

బెల్జియం, హాలెండు, లక్సెంబర్గులకు ఓటిగ్రాంలు

బెల్జియం, హాలెండు, లక్సెంబర్గులకు హైదరాబాదు (దక్కన్) నుండి [illegible] చేసి [illegible] ఒకప్రకటనలో తెలుపబడినది

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn, Editor S. Prathapa Reddy, B. A. B. L.